


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

6 పేజీలు

మంగళవారం 8, అక్టోబరు 2024





## శ్రీవారి గరుడ సేవకు వచ్చే భక్తులకు
# అంకితభావంతో సేవలు అందించండి : టిటిడి ఈవో

**సమన్వయంతో భక్తులకు సేవలు అందించండి : అదనపు ఈవో**




తిరుమల,7అక్టోబర్,మనం న్యూస్: శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రముఖమైన గరుడసేవకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు హృదయపూర్వకంగా సేవలందించాలని టిటిడి ఈవో జె .శ్యామలరావు పిలుపునిచ్చారు. గరుడ సేవకు డిప్యూటేషన్ పై నియమితులైన ఉద్యోగులు తమ విధులను పూర్తి అంకితభావంతో నిర్వర్తించాలని, తమ పనిలో తమ హృదయాన్ని అంకితం చేయాలని టీటీడీ ఈవో కోరారు.

తిరుమల ఆస్థాన మండపంలో సోమవారం సాయంత్రం ప్రత్యేకంగా సిబ్బందిని ఉద్దేశించి టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో మాట్లాడుతూ, ఈ ఏడాది నాలుగు మాడ వీధుల్లోని 183 గ్యాలరీల్లో గరుడసేవ ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేశామన్నారు. గ్యాలరీలలో వేచి ఉన్న యాత్రికుల సౌకర్యాలను పర్యవేక్షించేందుకు ఒక కో-ఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

"పరిష్కరించలేని సమస్య ఏదైనా ఉంటే, ఆలస్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని చెప్పారు. సమన్వయం మరియు సమిష్టి కృషి చాలా ముఖ్యమైనవి," అని ఈవో అన్నారు. అంతకుముందు అదనపు ఈవో మాట్లాడుతూ, ప్రతి డిప్యూటేషన్ ఉద్యోగి తన పని ప్రదేశంలో ముందుండాలన్నారు. "మేము గత సంవత్సరాల కంటే మెరుగైన సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేని సేవలను అందించడం కోసం ఎక్కువ మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. తూర్పు మాడ వీధి 176, దక్షణం 76, పడమర 129, ఉత్తరం 182 కోసం నాలుగు మడ వీధులలో 180 గ్యాలరీలలో మొత్తం 563 సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. విధులలో 360 మంది సహాయక సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. తాజా సమాచారం మేరకు తిరుమలకు భక్తులు భారీగా చేరుకుంటున్నారని, మంగళవారం ఉదయం 10 గంటలకే గ్యాలరీలన్నీ నిండిపోయే అవకాశాలున్నాయని జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు పాల పంపిణీని ఇప్పటి నుంచే ప్రారంభిస్తామన్నారు. సివిఎస్ఓ శ్రీధర్ మాట్లాడుతూ, వాహన సేవలు పూర్తయిన వెంటనే ఎలాంటి అవాంతరాలు లేకుండా భక్తులను బయటకు పంపేందుకు ప్రణాళిక బద్ధంగా ప్రతి వీధికి ఒక ఏవిఎస్ఓ ని ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో యాత్రికులను తరలించేందుకు మాడ వీధులను ఖాళీగా ఉంచుతామన్నారు. అధికారులందరికీ హ్యాండ్ సెట్‌లు అందజేస్తామని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వారు కమాండ్ కంట్రోల్‌ను సంప్రదించి సమస్యను తెలియజేయవచ్చని ఆయన తెలిపారు.

గరుడసేవ రోజున ప్రత్యేకంగా నాలుగు మాడ వీధుల్లో 1500 మంది శ్రీవారి సేవకులతో అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ చేయనున్నట్లు టీటీడీ చీఫ్ పీఆర్వో డాక్టర్ టి.రవి తెలిపారు. అన్నప్రసాదం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ప్రసాదాల మెనూను పక్కాగా ప్లాన్ చేశామని, ఎలాంటి సమస్య లేకుండా పోలీసులు, విజిలెన్స్ సహకారంతో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, డిప్యూటీ ఈవో శ్రీమతి ఆశాజ్యోతి, విజిఓ సురేంద్ర మరియు ఇతర సెక్టోరల్ అధికారులు, సీనియర్ అధికారులు, ఇన్‌ఛార్జ్ అధికారులు, డిప్యుటేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మూడవరోజు వైభవంగా
# శ్రీవారి స్నపన తిరుమంజనం



తిరుమల,7అక్టోబర్,మనం న్యూస్: మూడవ రోజు స్నపన తిరుమంజనం సోమవారం రంగనాయకుల మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది.మధ్యాహ్నం 1గంటకు ప్రారంభమైన ఉత్సవమూర్తులకు పవిత్ర సుగంధ స్నానం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. వేదపారాయణమారులు శ్రీ సూక్తం, భూ సూక్తం, పురుష సూక్తం, నారాయణ సూక్తం, నీలా సూక్తాలను లయబద్ధంగా ఆలపించారు.మూడవ రోజు సుగంధ స్నానం పూర్తయిన తర్వాత శ్రీదేవి మరియు భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారిని విశేషమైన పూలమాలలు మరియు కిరీటాలతో అలంకరించారు. లవంగాలు, ఏలకులు, అంజీర, పిస్తాతో పాటు గులాబీ రేకులు, స్ట్రాబెర్రీలతో ఉత్సవ మూర్తులను ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సర్వభూపాల వాహనసేవలో ఆకట్టుకున్న నృత్య, కళా ప్రదర్శనలు





శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం రాత్రి జరిగిన సర్వభూపాల వాహన సేవలో 20 బృందాలు, 527 మంది కళాకారులు తమ తమ కళాకృతులతో స్వామి వారిని ఆటలతో పాటలతో సేవించున్నారు. ఇందులో మనం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళా బృందాలతో పాటు, జార?ండ్, కేరళా, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రల నుండి వచ్చిన కళా బృందాలు ప్రదర్శించిన తీరు భక్తులను సంబ్రమాశ్చర్యాలతో, భక్తిరసాన్ని నింపాయి. తిరుపతికి చెందిన శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులచే భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు, హైదరాబాద్ నుండి వచ్చిన గణేశ్ బృందం కొమ్ము కోయ, గోండు నృత్యం, వికారాబాద్ నుండి వచ్చిన అశోక్ బృందం ప్రదర్శించిన కోయ నృత్యం, రాజమండ్రికి చెందిన కె.రాణి బృందం కేరళ డ్రమ్స్, కడపకు చెందిన సి.బాబు బృందం

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 200 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్ ) లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.**






తిరుపతిటౌన్, అక్టోబరు 7 : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన 200 అర్జీలను నిర్దేశించిన గడువులోగా అర్థవంతంగా పరిష్కా రం చూపాలని, అలసత్వం వహిం చరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులకు సూచిం చారు.సోమవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ పెంచల్ కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు నరసింహులు, దేవేంద్ర రెడ్డి, రామ్మోహన్ లతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు**

రెవెన్యూ శాఖ %-% 136, పంచాయతీరాజ్ శాఖ -07, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ -01, వైద్య ఆరోగ్యశాఖ-3, పోలీస్ శాఖ -8, సెర్ప్ - 10, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -8, స్కిల్ డెవలప్మెంట్ -4, స్కూల్ ఎడ్యుకేషన్ -1, వికలాంగులు వయో వృద్ధులు శాఖ -2, ఎంపి యూడి - 6, ఎస్.సి కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ - 1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు -1, డ్వామా -2, ఐ సి డి ఎస్ - 2, సమగ్ర శిక్ష అభియాన్ -2, హౌసింగ్ -2, రిజిస్ట్రేషన్ %డ% స్టాంప్స్ -1, సోషల్ వెల్ఫేర్ -2, అటవీశాఖ -1 వెరసి మొత్తం 200 వినతులు రావడం జరిగిందని అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్ధవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు.



## సీఎం చంద్రబాబుని కలిసిన ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఢిల్లీలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. ఢిల్లీలో సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ఇతర కేంద్ర మంత్రులను కలిసేందుకు సీఎం చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఇతర ఎంపీలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ని సీఎం ఆప్యాయంగా పలకరించారు.

## మంత్రులు ఆనం, నారాయణ ను కలిసిన పట్టాభి



నెల్లూరు, మనం న్యూస్: విజయవాడలోని పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ని ఆయన నివాసం వద్ద వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# జిల్లాలో సమృద్ధిగా ఇసుక నిల్వలు: కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్ : జిల్లాలో ఇసుక నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, జిల్లాలోని మూడు ఇసుక యార్డులలో 70వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. జిల్లాలో ఇసుక నిల్వలు, సరఫరాపై సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్, ఎస్పీ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత లేదని, ప్రజల అవసరాల కంటే రెట్టింపు ఇసుక అందుబాటులో వుందని చెప్పారు. జిల్లాలోని మూడు ఇసుక యార్డులలో 70వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. మన జిల్లాలో గత ఏడాది కంటే 50శాతం తక్కువ ధరకు ఒక టన్ను ఇసుకను రూ.350కే అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ప్రతిరోజూ సుమారు 3500 టన్నుల ఇసుక అవసరమవుతుందని, మన దగ్గర సుమారు 4500 టన్నుల వరకు ఇసుక అందుబాటులో వుందని, దీనిని 7000 మెట్రిక్ టన్నుల వరకు పెంచనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మన జిల్లాతో పాటు ప్రకాశం, బాపట్ల జిల్లాలకు ఇసుకను అందించనున్నట్లు చెప్పారు. కందుకూరులో మరో యార్డును ప్రారంభిస్తున్నామని, ఈనెల 15వ తేదీ తరువాత మరో నాలుగు ఓపెన్ రీచ్‌లను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మినగల్లు, పడమటి కంభంపాడు, పల్లిపాడు, విరువూరులో ఈ ఓపెన్ రీచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో డీ సిల్టేషన్ పాయింట్ల ద్వారా 2,26,198 టన్నులు, సెమి మెకన్నైజ్డ్ రీచ్‌ల ద్వారా 13,03,500 టన్నులు, ఓపెన్ రీచ్‌ల ద్వారా 2,86,500 టన్నులు మొత్తం 18,16,198 టన్నుల ఇసుకను జిల్లాలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ వివరించారు. ప్రజలు ఎవరూ కూడా ఇసుక కోసం దళారులను ఆశ్రయించవద్దని, ప్రజలందరూ ఏపి శాండ్ పోర్టల్ ద్వారా మాత్రమే ఇసుకను బుక్ చేసుకోవాలని సూచించారు. ఏపి శాండ్ పోర్టల్‌లో ఇసుక బుక్ చేసుకున్న వారు సొంత వాహనం ద్వారా ఇసుక తీసుకెళ్లవచ్చని లేదంటే పోర్టల్‌లోనే ట్రాన్స్‌పోర్టు సౌకర్యం కూడా ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్‌పోర్టు చార్జీలను సిస్టం ద్వారా నిర్ణయిస్తామని, ఆ మేరకు పోర్టల్‌తో అనుసంధానమైన 300పైగా ట్రాన్స్‌పోర్టర్లలో ఎవరైనా ముందుకొచ్చి ఇసుకను సిస్టం నిర్ణయించిన ధరకే రవాణా చేస్తారని చెప్పారు. ట్రాన్స్‌పోర్టు ధరల విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రజల అవసరాలకు పోను ప్రైవేటు, ప్రభుత్వ భవన నిర్మాణాలకు బల్క్‌గా ఇసుక సరఫరాకు పోర్టల్‌లో 25శాతం కేటాయించామని, బల్క్ బుకింగ్స్‌ను జేసీ పరిశీలించి ఆమోదించనున్నట్లు చెప్పారు. ఇసుక పక్కదారి పట్టకుండా జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీని నియమించినట్లు కలెక్టర్ చెప్పారు. ఇసుక దుర్వినియోగం కాకుండా బుక్ చేసుకున్న ఇసుకను సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో సచివాలయ వ్యవస్థ, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు చెప్పారు.


**ఇసుక ఫిర్యాదులు, సమాచారం కోసం టోల్‌ఫ్రీ నెంబరు 0861 2943569 ఏర్పాటు**

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫెసిలిటేషన్ సెంటర్, హెల్ప్ డెస్క్, కోఆర్డినేషన్ టీంను 8మంది సచివాలయ ఉద్యోగులతో ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ టీం వినియోగదారులు, ట్రాన్స్‌పోర్టర్లతో సమన్వయం చేసుకుంటూ ఇసుక సకాలంలో సరఫరా అయ్యేందుకు పనిచేస్తుందని చెప్పారు. ఇసుక ఫిర్యాదులు, సమాచారం, సందేహాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 0861-2943569ను ప్రజలు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

**ఇసుక అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచాం : ఎస్పీ కృష్ణకాంత్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన ఇసుక విధానంలో అక్రమాలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఎస్పీ కృష్ణకాంత్ చెప్పారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులతో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని మూడు ఇసుక యార్డుల వద్ద సీసీ కెమెరాలతో నిఘా వుంచామని, గుర్తింపు పొందిన వాహనాలను మాత్రమే యార్డులలోనికి అనుమతిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఇప్పటివరకు 350మందిపై కేసులు నమోదు చేశామని, 290కి పైగా వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు. మీడియా వారు కూడా ఇసుక అక్రమాలపై సమాచారాన్ని తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ కూడా ఇసుక కోసం దళారుల మాటలు నమ్మకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సూచించారు.

# అర్జీల పరిష్కారానికి తగు చర్యలు :కలెక్టర్



నెల్లూరు, వుదయం:ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పేర్కొన్నారు.

సోమవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా అధికారులు ఆ దిశగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చూపకుండానే ఆయా అర్జీలను మూసి వేయకూడదన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాని సందర్భాలలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీల పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు.

కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్%శీ% 264 అర్జీలు అందాయి. ఇందులో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించి 126 అర్జీలు, మున్సిపల్ శాఖకు సంబంధించి 39 , పంచాయతీ రాజ్ కు 21, పోలీసు శాఖ కు సంబంధించి 19 అర్జీలు, సర్వే కు 15 అర్జీలు వున్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, జడ్పీ ఇంచార్జి సీఈవో మోహన్ రావు , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు కుమారి, డ్వామా పిడి గంగా భవాని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డిఇవో రామారావు, డిటిసి చందర్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, సమగ్ర శిక్ష ఏపీవో ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వరి దేవిగా అలరించిన చౌడేశ్వరి దేవి అమ్మవారు



పుంగనూరు అక్టోబర్ 7 మనం న్యూస్ : మండలంలోని చదల్ల శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరీ దేవి నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి మూలవిరాట్టు సోమవారం శ్రీ అర్ధనారీశ్వరి దేవి అలంకరణ దర్శనమిచ్చారు. అన్యోన్య దాంపత్యానికి నిదర్శనంగా సగం మేనితో ఒకరి వెలసిన ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు లోకంలో భార్యాభర్తలు తమలా ఆదర్శంగా ఉండాలని సూచించిన రూపమే అర్ధనారీశ్వర రూపమని అర్చక స్వాములు వివరించారు. ఆలయంలో ఉదయాన్నే వేద పండితుల ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలను పురస్కరించుకుని విశేష అభిషేకము అర్ధనారీశ్వరి అలంకరణ గావించారు ఈ సందర్భంగా ఎన్వీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏన్. వేణుగోపాల్ రెడ్డి, ఉషశ్రీ దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది. ఎన్.వి.ఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి బృందం భక్తులకు సేవలందించారు.

## మహా చండీ దేవి అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ.



బంగారు పాల్యం అక్టోబర్ 7. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం 5వ రోజు లలితా త్రిపుర సుందరి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఉదయదారులుగా బొమ్మాయిపల్లికి చెందిన కే పట్టాభి, కే. మునస్వామి కె. నారాయణస్వామి, అమ్మవారికి అలంకరణలు చేసి వారు మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు కల్పించారు. చుట్టుపక్కల వారు ఐదవ రోజు అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప, ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్, రాజేంద్ర నాయుడు శివలింగయ్య రామ్మూర్తి నాయుడు సుబ్బానాయుడు వేణుగోపాల్ నాయుడు శంకరయ్య తులసి మురళి ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు

## పార్వతీదేవిగా అలరించిన బోయకొండ గంగమ్మ







ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు అత్యంత వైభవముగా జరుగుచున్న దసరా మహోత్సవము సోమవారం 4వ రోజున అమ్మవారు పార్వతి దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చినారు. చౌడేపల్లి కి చెందిన శివకుమార్ శ్రీదేవి శిరీష రాధా క్రిష్ణ, బెంగళూరు విమలమ్మ సంజీవరెడ్డి, సోమల సుజాత రెడ్డెప్ప, అన్నపూర్ణ హెూటల్, దేవనహళ్లి గుననేత్ర గురు ప్రసాద్, బెంగళూరు వెంకటమ్మ చిక్కే మునిశెట్టి, తిరుపతి తోట రాధిక %ు% శ్రీ తోట అంజప్ప, బెంగళూరు కోమల నారాయణ స్వామి, చెన్నై సుగిత సురేశ్, ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హెూమము, చండీ హెూమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.

## మహా చండీగ అవతారమెత్తిన వైష్ణవి దేవి



మండలంలోని పంచాయతీ కేంద్రం కుదిపట్ల స్వయంభు వైష్ణవి దేవి మహా చండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు దసరా మహోత్సవాలలో భాగంగా 5వ రోజున అమ్మవారికి ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో విశేష అభిషేకము మహా చండి అలంకరణ గావించారు ఇక్కడి నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు

## నేడు ఎస్ కే ఆర్ చే బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ





శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా ఈనెల 8న బోయకొండ గంగమ్మకు ధనలక్ష్మి దేవి అలంకారం నిర్వహించనున్నారు బోయకొండ మాజీ చైర్మన్లు ఎస్.కె వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి రతీదేవి రమణారెడ్డిలు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు ఈ మేరకు ఎస్ కే ఆర్ మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోట గ్రామంలో పలువురుతో సమావేశం నిర్వహించారు చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు అనంతరం చౌడేపల్లి పరిధిలోని పొదలపల్లిలో మాజీ సర్పంచ్ కృష్ణయ్యను పరామర్శించారు గ్రామంలో వినాయక స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు దేవాలయాల జీర్ణోదరణ కు కృషి చేస్తున్న ఎస్.కె వెంకటరమణారెడ్డిని పలువురు సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జల్లి మనోహర్ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పురుషోత్తం తెదేపా నాయకులు నరేష్ రఘునాథ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు మనోహర్ రాయల్ మరో నేత గందోడి ప్రవీణ్ తద్దితరులు పాల్గొన్నారు.

## మహా చండీ అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



మనం న్యూస్ సదుం అక్టోబర్ 7: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం దసరా ఉత్సవాలో భాగంగా సదుమమ్మ ఆలయంలో మహా చండి అలంకరణలో అమ్మవారిని పుష్పలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అంతే కాకుండా జాంద్రపేటలో వెలసిన చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు బూరగమంద లో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,టీటీడీ సిబ్బంది గ్రామస్తులు జక్కల రవి , రెడ్డప్ప రెడ్డి,సుబ్రహ్మణ్యం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారికి శ్రీవిల్లిపుత్తూరుమాలలు







తిరుమల,7అక్టోబర్,మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు సోమవారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.

రెండు కుటుంబాల వారీగా ఆండాళ్ మరియు శిఖామణి మాలలు : ఆండాళ్ మాల – షికామణి మాల అని కూడా పిలువబడే రెండు దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు.

**భూదేవి అవతారం గోదాదేవి**

శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, విల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రంగరాజన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై వేణుగోపాలస్వామి అలంకారంలో శ్రీ మలయప్ప







తిరుమల,7అక్టోబర్,మనం న్యూస్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం ఉదయం శ్రీమలయప్ప స్వామివారు ఉభయదేవేరులతో కలిసి వేణుగోపాలస్వామి అలంకారంలో కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

**కల్పవృక్ష వాహనం – ఐహిక ఫల ప్రాప్తి**


క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం శ్రీవారు దర్శనమిచ్చారు.రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు.

వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకటయ్య చౌదరి, జెఈవోలు శ్రీమతి గౌతమి,వీరబ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నారాయణి అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ.


**గరుడ వాహనంపై ఎల్లమ్మ**





చంద్రగిరి అక్టోబర్ 7 మనం న్యూస్ :చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ. దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా పాలకమండలి చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మూడవరోజు సోమవారం ఉదయం అమ్మవారిని నారాయణి అలంకరణలో ముస్తాబు చేశారు. అనంతరం తిమ్మారెడ్డి వంశస్థులు ( చంద్రగిరి), రాణి ముని చంద్ర ( ఎగువ రెడ్డివారి పల్లి), వరదారెడ్డి గారి పావని ఢిల్లీ ప్రసాద్ రెడ్డి (చంద్రగిరి), కాపు వీధి చెంగల్రాయులు. కుమారుడు(చంద్రగిరి) భరణి కుమార్( చంద్రగిరి) గరుడ వాహనానికి ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తులను పడి కావలికి తీసుకువచ్చి గరుడ వాహనంపై అధిష్టించి, సుగంధ పరిమళ పుష్పాలు మరియు బంగారు ఆభరణాలతో అమ్మవారిని అలంకరించి దూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి. ఆలయం నుండి బ్యాండు పలకలు మరియు మేళతాళాలతో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ గరుడ వాహనంపై చంద్రగిరి పట్టణ పురవీధుల్లో విహరిస్తూ, భక్తులు కోరిన కోరికలు నెరవేరుస్తూ ముందుకు సాగారు. ముందుగా ఉభయ దాతలకు ఆలయ ఈవో కె మమత అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి మెంబర్లుమొగిలి గోపాల్ రెడ్డి, ఎం గోపి( డిష్ గోపి), ఆర్ వెంకట ముని, కె దుర్గ, డి. మునికృష్ణమనాయుడు, పి పాపమ్మ , యు. భారతి, జి దేవి, భక్తులు పాల్గొన్నారు.

# సర్వభూపాల వాహనంపై శ్రీ కాళీయ మర్ధనుడి అలంకారంలో శ్రీ మలయప్ప







తిరుమల,7అక్టోబర్,మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి సర్వభూపాల వాహనంపై కాళీయ మర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

**సర్వభూపాల వాహనం %–% యశోప్రాప్తి**

సర్వభూపాల అంటే అందరు రాజులు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిరృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని ఈ వాహనసేవ నుంచి గ్రహించవచ్చు.

వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో జె శ్యామలరావు,అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి కి పంచలోహపు నాగభరణం



కాణిపాకం అక్టోబర్ 7 మనం న్యూస్.శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి ఆలయమునకు పంచలోహపు నాగాభరణం మరియు స్వామి వారి ముఖ కవచము విరాళం సుమారు విలువ – 2,40,000/– రూపాయలు, దాత – శ్రీ మధుసూదన్ నాయుడు, (మాజీ సర్పంచ్ కాణిపాకం) వారి కుటుంబ సభ్యులు, కాకర్లవారి పల్లి వాస్తవ్యులు, వీరు మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ఏఈవో రవీంద్రబాబు, అందజేశారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో ఆంధ్ర ప్రదేశ్ క్రీడ ప్రాథమిక సంస్థ చైర్మన్ రవి నాయుడు



కాణిపాకం అక్టోబరి 7 మనం న్యూస్. శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ ప్రాథమిక సంస్థ (శాప్) చైర్మన్ శ్రీ అనిమిని రవి నాయుడు గారు, స్వామివారిని దర్శించుకున్నారు, వీరు స్వామి వారి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, మరియు భువనేశ్వరి గార్ల పేరులపై ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్







తిరుపతి : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా రెండు రోజులపాటు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. సామాన్యుల చెంతకు అంతరిక్ష పరిజ్ఞానాన్ని తీసుకెళ్లాలని ఉద్దేశంతో వినూతన కార్యక్రమాలను, విద్యార్థుల్లో ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, ప్రోత్సహించేందుకు ఇస్రో ఈ వారోత్సవాలుకు శ్రీకారం చుట్టినట్లు షార్ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల నందు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్, షార్ జనరల్ మేనేజర్ ఎన్. ఎన్.ఎన్.ఎన్ మూర్తి, డిప్యూటీ డైరెక్టర్ పి.సునీల్ , ఎస్ వి సి ఈ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, సమన్వయకర్తలు డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి డాక్టర్ వి.మధురిమలు జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా సాంకేతికంగా పరిశోధనలు కొనసాగిస్తూ, అంతరిక్ష సాంకేతికత వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులకు సమర్థమైన, యోగ్యమైన పరిష్కార మార్గాలను కనుగొనాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పాఠశాలల స్థాయి నుండే అంతరిక్ష సాంకేతిక అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు వారి విద్యతోపాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఇస్రో ప్రతినిధులు మాట్లాడుతూ వాతావరణ మార్పులను గమనిస్తూ తత్సంబంధిత పరిశోధనలకు రాడార్లు ఉపగ్రహాలను ఆవిష్కరిస్తూ ఎప్పటికప్పుడు సమగ్రమైన విశ్లేషణ, సూచనలను ఇస్రో అందించగలుగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అంతరిక్ష వారోత్సవాలకు ఎస్వీసీని వేదికగా ఉంచినందుకు షార్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వాతావరణ అంశాలలో సవాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అంతరిక్ష పరిశోధనల తాలూకా ఫలాలు ఉపయోగపడాలని తద్వారా మానవ మనుగడ భద్రతకు, భరోసా ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైజ్ఞానిక ప్రదర్శనలు, వకృత్వ పోటీలు తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో స్పేస్ ఆన్ వీల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# భక్తుల సౌకర్యార్థం త్వరలో మొగిలి నుండి కాణిపాకానికి బస్సు ను ఏర్పాటు







**స్థానిక పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్.**

బంగారు పాలెం అక్టోబర్ 7. మనం న్యూస్ : చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మొగిలి పార్వతి పరమేశ్వరులు వెలసియున్న దక్షిణ కాశిగా పేరొందిన మొగిలేశ్వర స్వామి గుడిని మరింత అభివృద్ధి దిశగా ఏర్పాటు చేయనున్నట్టు మొగిలి ఆలయంలో సోమవారం జరిగిన సభా సమావేశంలో ఆయన తెలియజేశారు. సోమవారం ఐదు గంటలకు మొగిలి ఆలయానికి విచ్చేసిన స్థానిక పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ను ఆలయ మర్యాదలతో మొగిలి టెంపుల్ ఈవో మునిరాజు లు ఘనంగా స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక అభిషేకాలు కల్పించి, కామాక్షి సమేతంగా దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి అర్చకులు వేదమంత్రాలనుచదివి, రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు కలగాలని దీవించారు. మొగిలి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ, రానున్న ఐదు సంవత్సరాలలో సుమారు 5000 నుండి 10000 మంది భక్తులు వచ్చే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలయ కమిటీ సమావేశంలో తెలిపారు. శ్రీకాళహస్తి,కాణిపాకం దేవాలయాల్లో భక్తులు స్వామివారికి ఎలా పొటెత్తుతున్నారో అదే తరహాలో రానున్న రోజుల్లో మొగిలి దేవాలయానికి వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.మొగిలి ఆలయానికి ఎంతో చరిత్ర ఉందని, దేవరకొండను కూడా మరింత అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఉందని ఇప్పటికే గోశాలను కూడా అభివృద్ధి చేయడం ద్వారా హర్షం వ్యక్తం చేశారు. మొగిలి ఆలయాన్ని పునరుద్ధరీకరణ చేసి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ తెలపడం జరిగింది. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు, ఎన్ పీ ధరణి,ఎన్ పీ రాధాకృష్ణ, కోకా ప్రకాష్ నాయుడు జనార్ధన్ గౌడ్, కమల్ నాథ్ రెడ్డి, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు , ఆలయ ఈవో మునిరాజులు, మేనేజర్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# సర్వభూపాల వాహనసేవలో ఆకట్టుకున్న నృత్య, కళా ప్రదర్శనలు







(మొదటి పేజీ తరువాయి)

ప్రదర్శించిన డప్పుల విన్యాసాలు, బెంగళూరుకు చెందిన దీప్తి బృందం ప్రదర్శించిన కృష్ణామృత కల్పమ్ ం వా ఎ క ం , గురువాయూర్ కు చెందిన పి.టి.చంద్రన్ బృందం ప్రదర్శించిన తిరువట్టకాళి అనే ప్రదర్శన, జార?ండ్ కు చెందిన రూప్ సింగ్ బృందం ప్రదర్శించిన ఛండాలి నృత్యం, గుంటూరుకు చెందిన విజయలక్ష్మి ప్రదర్శించిన కాశ్మీరీ నృత్యం రెండు కళ్ళు చాలవు అన్నట్లు సాగింది. తమిళనాడుకు చెందిన సంధ్య బృందం ప్రదర్శించిన భరతనాట్యం, విశాఖపట్నం, శ్రీకాకుళం, తిరుపతి పట్టణాలకు చెందిన కోలాట బృందాలు ప్రదర్శించిన తీరు భక్తులను ఎంతగానో అలరించాయి.

# సామాజిక సంస్కర్త కు చిన్నబ్బ మృతదేహానికి ఘన నివాళులు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ఎస్ఆర్ పురం మనం న్యూస్ అక్టోబర్ 7: ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పంచాయతీ పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన సామాజిక సంఘసంస్కర్త రాష్ట్ర వైఎస్ఆర్సిపి విజిలెన్స్ మానిటర్ మెంబర్, మరియు ఆరిమాని గంగమ్మ తల్లి మాజీ కమిటీ సభ్యులు ఎం చిన్నబ్బ అనారోగ్యంతో మృతి చెందారు ఈ సమాచారం అందుకున్న రాష్ట్రం మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చేయాలని ఆర్థికంగా శుభ్రంగా ఉండాలని అన్ని రంగాల్లో వెనుకబడిన తరగతులు అధిక ప్రాథమిక కల్పించాలని పోరాటం చేసిన వ్యక్తి చిన్నబ్బ అని ఆయన సేవకు కొనియాడారు. నేటి యువత చిన్నబ్బ ను ఆదర్శంగా తీసుకుని తమ హక్కుల కోసం ఉద్యమించాలని అన్నారు. చిన్నబ్బ నేడు మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో జరగని ముద్ర గా వేసిందని అన్నారు. ఆయన వెంట సంఘసంస్కర్తలు దళిత సంఘనాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు.








## సద్గుర యోగి నారాయణ కైవరం తాత విగ్రహం ఏర్పాటుకు బలిజ కులస్తులు వినతిపత్రం

కుప్పం అక్టోబర్ 7 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి శ్రీ సద్గురు యోగినారాయణ కైవారం తాత గారి విగ్రహం పెట్టేందుకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు కడ.పిడి మర్మత్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు మున్సిపాలిటి సర్కిల్ నాలుగు కూడలి పరిధిలో పెట్టేందుకు ఏర్పాటు చేసేటట్టు చూస్తామని ఎమ్మెల్సీ శ్రీకాంత్ మరియు కడపిడి మర్మత్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో బలిజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన ఆరిమాని గంగమ్మ తల్లి

### గంగమ్మ తల్లి కి ఘనంగా అభిషేకాలు





ఎస్ఆర్ పురం మనం న్యూస్ అక్టోబర్ 7: ఎస్ ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టు ఇలవేల్పు గంగమ్మ తల్లి దసరా ఉత్సవాలు ఏడవ రోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటపతి ఆచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం, గాయత్రీ దేవి షోడశపూజలుకార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులు కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆరిమాని గంగమ్మ తల్లి గాయత్రి దేవి అలంకారంలో గ్రామ పురవీధుల్లో అమ్మవారు ఊరేగారు. అమ్మవారి ఊరేగింపుకు తయ్యూరు సర్పంచ్ వరదమ్మ కుమారుడు నాగమణి ,నరేష్ మరియు చిరంజీవి ఉభయ దారులుగా వ్యవహరించారు. ద్రౌపతి వస్త్రాభరణం వీధి నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లింగారెడ్డి, ఆలయ నిర్వాహకులు రమణ ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు మనోరమ ,జ్యోతి, మునికృష్ణ, మంగమ్మ ,మంజుల, కుట్టేమ్మ, రామనాథం రెడ్డి, శంకర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, తయ్యూరు పాయకట్టు ప్రజలు పాల్గొన్నారు.


## శివుని దర్శించుకున్న బ్రాహ్మణ సాధికార కమిటి రాష్ట్ర కన్వీనర్



శ్రీకాళహస్తి, అక్టోబర్ 07,మనం న్యూస్.బ్రాహ్మణ సాధికార కమిటి రాష్ట్ర కన్వీనర్ కలపటపు బుచ్చిరాంప్రసాద్ సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆయన కువేదపండితులు ఆశీర్వాచనం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దూపదీపనైవేద్య పథకమునకు 10 వేల రూపాయలకు పెంపుదల చేస్తు జి.ఓ. జారీచేశారన్నారు.బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పరిచారకుల సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో హామీ మేరకు నిరుద్యోగ వేదపండితులకు నిరుద్యోగ భృతి త్వరలోనే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమం లో బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా కన్వీనర్ చిత్రపు హనుమంతరావు,సురేష్ కుమార్ లు పాల్గొన్నారు.









## వేడుకగా దసరా మహోత్సవం





శ్రీకాళహస్తి, అక్టోబర్ 07,మనం న్యూస్.స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర దసరా మహోత్సవాలు భాగంగా ఐదోవ రోజు అమ్మవార్ల కు విశేష అలంకరణ లు చేశారు. భక్తులు ఆయా అమ్మవార్ల ను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## తిరుమల శ్రీవారికి చెన్నై గొడుగులు



తిరుమల,7అక్టోబర్,మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు స్వామివారికి అలంకరించేందుకు హిందూ ధర్మార్థ సమితి చెన్నై నుండి తొమ్మిది గొడుగులు, రెండు పెరుమాళ్ నామాలను ఊరేగింపుగా సోమవారం తిరుమలకు తీసుకొచ్చింది. సమితి ట్రస్టీ ఆర్.ఆర్.గోపాల్జి ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం ముందు ఈ గొడుగులను టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందించారు. నాలుగు మాడ వీధుల్లో ఊరేగించిన అనంతరం ఆలయంలోకి తీసుకెళ్లారు. గరుడసేవలో ఈ గొడుగులను అలంకరించనున్నారు. చెన్నైకి చెందిన తిరుపతి అంబ్రాలా చారిటీస్ ట్రస్టీ వరదరాజులు 11 గొడుగులను టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావుకు శ్రీవారి ఆలయం వద్ద అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఏవో గా హరిబాబు బాధ్యతల స్వీకారణ



మనం న్యూస్ సదం అక్టోబర్ 7 : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండల పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా డివిస్ హరిబాబు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా సీనియర్ సహాయకురాలుగా వెంకటరమణమ్మ బాధ్యతలు చేపట్టారు . ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యలపరిష్కరానికి కృషి చేస్తామన్నారు.

## దళిత రైతులు భూములు కబ్జా పై రెవెన్యూ డివిజనల్ అధికారికి పిర్యాదు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 07,మనం న్యూస్. కే వి బి పురం మండలం కాళంగి గ్రామానికి చెందిన దళిత రైతులు సోమవారం శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారికితమ భూములను కబ్జా చేశారని పిర్యాదు చేశారు. కె వి బి పురం మండలం ఆదరం రెవెన్యూ గ్రామ దాఖలలో సర్వేనెంబర్ 168 /2 / లో 5 ఎకరాల ఐదు సెంట్లు, కాళంగి గ్రామంలో

1962 పక్కా సెటిల్మెంట్ శ్రీకాళహస్తిలో రిజిస్ట్రేషన్ ఆఫీసులో రికార్డయి ఉన్నది, అయితే ఈ భూములను ఆక్రమించి బెదిరిస్తున్నారంటు రైతులు అధికారులకు విన్నవించారు.ఉచ్చూరు చెంగమ్మ 80 సెంట్లు, ఉచ్చూరు గుండయ్య 10 సెంట్లు, ఉచ్చూరు శేఖర్ 30 సెంట్లు ,మల్లారపు మాతయ్య 1ఎకరా 10 సెంట్లు, యాసారం సుధాకర్ 30 సెంట్లు, యాసారం బత్తయ్య 30 సెంట్లు శ్రీపతి విజయమ్మ 30 సెంట్లు గల దళిత రైతుల తమ భూములను శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన రాజా స్కూల్ ఓనర్ ప్రసాద్ రెడ్డి, మురళి రెడ్డి, రమేష్ రెడ్డి వీరు ముగ్గురు ఆక్రమించారాని పిర్యాదులో పేర్కొన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమ మీద దౌర్జన్యం చేసి మమ్మల్ని ఎదురించే ధైర్యం మీకు ఎక్కడి నుంచి వచ్చింది అంటూ మాదిగ నాయాల అంటూ చెప్పలేని పదాలతో తిడుతున్నారని తమ పొలాలు తమకు రక్షణ కల్పించాలని ఆర్డిఓ ఏవో శ్రీదేవి కి విన్నవించారు. కార్యక్రమంలో శేఖరు వెంకటకృష్ణ, రోశయ్య, గిరి ఏరా స్వామి, వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం

**4 టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**ఎంపీడీవో గిడ్డయ్యను ఘనంగా సన్మానించిన కూటమి శ్రేణులు**



చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 7 మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. సోమవారం పార్టీ మండలాధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో గిడ్డయ్యకు కూటమి శ్రేణులు శాలువాలను కప్పి,పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను , అర్హతనే ప్రామాణికంగా తీసుకుని పార్టీలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండల అభివృద్ధికి మహర్దశ కలిగేలా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. అభివృద్ధి చేయాల్సిన పనులకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ప్రజారంజకంగా పాలనను కొనసాగిస్తున్న ప్రభుత్వానికి, ప్రజల మన్ననలను పొందేలా సేవలు అందించాలన్నారు.అందుకు అధికారులకు అన్నివేళలా కూటమి శ్రేణులు తమ వంతు తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతో అభివృద్ధిని సాధిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్,అనంత చంద్రశేఖర్, గురుమూర్తి,రమేష్ రెడ్డి, రమణారెడ్డి, హరి,నారాయణ రెడ్డి, నాగిరెడ్డి, మురళి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎంబీఏమరియు ఎంసీఏ 2024 లో ఉత్తీర్ణులైన వారికి స్పాట్ అడ్మిషన్లు

కుప్పం అక్టోబర్ 7 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం నందు 2024 -25 సంవత్సరానికి సంబంధించి ఎంబీఏ మరియు ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి గాను %ఖూా×జజు% - 2024 పరీక్ష యందు ఉత్తీర్ణులైన వారికి స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి 10 తేదీ లోపు ఆన్ లైన్ నందు రిజిస్ట్రేషన్ ఫీజు 1000/- చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డీన్ ఎకడమిక్ అఫైర్స్ కె . శ్యామల ఒక ప్రకటనలో తెలియచేశారు. పూర్తి వివరములు కొరకు ద్రావిడ విశ్వవిద్యాలయ వెబ్ సైట్ (www.dravidianuniversity.ac.in) ను సందర్శించవలసినదిగా కోరడమైనది.

## ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన బొజ్జల బృందమ్మ



శ్రీకాళహస్తి, అక్టోబర్ 07,మనం న్యూస్.పట్టణంలోని ప్రభుత్వ హాసుపత్రిని, డయాసిస్ సెంటర్ ను బాలింతల వార్డును బొజ్జల బృందమ్మ సోమవారం పరిశీలించారు. అదే విధంగానే అన్నా క్యాంటీన్ ను సందర్శించి అన్నా క్యాంటీన్ భోజనాన్ని పరిశీలించారు.

## రెండు ఇళ్లలో చోరీ

**నగదు, బంగారం నగలు అపహరణ.. కేసు నమోదు**

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని వి ఆర్ ఆర్ కాలనీ నివాసి పురోహితులు భాస్కర్ స్వామి, పాత కరెంట్ ఆఫీస్ నివాసి చిరంజీవి వారు కుటుంబ సమేతంగా తిరుమల బ్రహ్మోత్సవాలకు 5 వ తేదీ శనివారం వెళ్లి ఆదివారం రాత్రి 10 గంటలకు తిరిగి ఇంటికి వచ్చే సమయానికి తలుపులు తెరిచి ఉండటం బీరువా పగలగొట్టి నగలు, 229 గ్రాముల బంగారం, 330 గ్రాముల వెండి,నగదు 2లక్షలు ఆపహకరించుకుపోయినట్లు భాధితుడు భాస్కర్ రావు పిర్యాదుతో %ంఱ% షేక్ షావల్లి కేసు నమోదు చేసి దరియాప్తు చేస్తున్నట్లు ఆయనవిలేకరులకు తెలిపారు. ఈదొంగతనాలు జరగటంతో స్థానికులు బయభ్రాంతులకు లోనవ్వుతూ బయటనుండి వచ్చిన దొంగల పనా లేకపోతే తెలిసిన వ్యక్తుల పనా అన్న సంధిగ్ధంలో ఉన్నట్లు సమాచారం

## పుంగనూరు మేలుందొడ్డి వద్ద క్వారీలో జిలీటన్ స్టిక్స్ పేలుడు

**4 ఇద్దరి పరిస్థితి విషమం మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**



పుంగనూరు అక్టోబర్ 7 మనం న్యూస్: పుంగనూరు మండలం వనమల దిన్నె పంచాయతీ మేలుందొడ్డి సమీపంలో గల రామినేని క్వారీలో ఈరోజు సోమవారం సాయంత్రం ఉన్నట్టుండి ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించడంతో అక్కడ నిర్మించిన షెడ్డు పూర్తిగా చల్లా చెదురై 100 మీటర్లు వరకు రాళ్లు పూర్తిగా పడి వున్నాయి.అందులోని బ్యాటరీలు, జనరేటర్ బాగానే ఉన్నాయి. ఈ ప్రమాదం క్వారీకి ఉపయోగించే జెలెటిన్ స్టిక్స్ వల్ల పేలి ఉండవచ్చుంటున్నారు. ఈ ఘటనలో షెడ్డులో ఉన్న నలుగురిలో ఇద్దరికి గాయాలు కావడంతో మరో ఇద్దరి అన్నదమ్ముల పరిస్థితి విషమంగా ఉండడంతో పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి మెరుగైన చికిత్స కోసం తిరుపతి సిమ్స్ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పలమనేరు డిఎస్పి ప్రభాకర్ మాట్లాడుతూ ఇక్కడ లిథియం ద్వారా పేలుడు జరిగి ఉండొచ్చని పేలుడు భారీగా జరిగిందని ఇక్కడ ఉన్న షెడ్డును చూస్తే అర్థమవుతుందని పూర్తిగా ఈ పేలుడు ఎలా జరిగిందో దర్యాప్తు ద్వారా తెలుస్తుందన్నారు.

# స్వామికి కాదు ధర్మానికి సేవ చేయాలనుంది

**ఆధ్యాత్మిక శ్రీమూర్తి లెక్చరర్ సుధావాణి బృందం విజ్ఞప్తి**



ఆ దేవదేవుని పాదాల చెంత పుట్టి.. ధర్మో రక్షతి రక్షితః

అనే సూక్తిని పాటిస్తూ... తల్లిదండ్రుల నుంచి పుణికి పుచ్చుకున్న స్వామి భక్తిని.. చిన్ననాటి నుంచి నేటి వరకు ఆరాధ్య దైవంగా శ్రీవారిని స్మరించుకుంటూ.. జీవిస్తున్న తనకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా ఒక్క అవకాశం ఇవ్వాలని.. శ్రీ చైతన్య విద్యా సంస్థలలో ఫిజిక్స్ లెక్చరర్ గా పనిచేసే డాక్టర్ నాగ సుధావాణి వారి సౌందర్య లహరి మహిళా సేవా సమితి సభ్యులు హేమలత, పూర్ణిమ, ఉమామహేశ్వరీ లతో కలిసి తిరుపతి ప్రెస్ క్లబ్లో సోమవారం సుధావాణి మనసులోని మాటను తెలియజేశారు. వీరు మాట్లాడుతూ.. తిరుమలగిరి క్షేత్రం పై ఆ శ్రీవారి దేవేరి లక్ష్మీదేవి భూత కారుణ్య లక్ష్మీ గా వేంచేసిందని.. కలియుగ ఆరంభాన్ని గుర్తు చేశారు. ఏ ఇల్లు అష్టైశ్వర్యాలతో తులతూగుతుందో ఆ గృహానికి ఆ గృహిణే ఆదర్శమని... అదే విధంగా టీటీడీ బోర్డులో మహిళలకు అవకాశం ఇస్తే స్వామి మీద భక్తి కంటే .. ధర్మాన్ని కాపాడాలనే యుక్తి..

తోనే స్వామి మెప్పు పొందుతామనితెలియజేశారు. నాకు డబ్బు లేదని , రికమండేషన్ అంతకన్నా లేదని కేవలం ఆధ్యాత్మిక భావాలతో పాటు తిరుమల కొండ పై ధర్మం గాడి తప్పకూడదన్న ఏకైక సిద్ధాంతంతోనే.. తాను టీటీడీ బోర్డులో సభ్యురాలిగా ఉండాలని కోరుకుంటున్నాన న్నారు.. శ్రీవారే తనకు సిఫార్సు చేస్తాడన్న ఒక్క నమ్మకంతో మీడియా

ముందుకు వచ్చినట్లు తెలిపారు. ధర్మాన్ని కాపాడాలనే తన మనసులోని భావాన్ని.. సీఎం చంద్రబాబు అర్థం చేసుకుని అవకాశం కల్పించాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ గారు దళిత గుండ్లూరి శ్రీనివాసులు కు న్యాయం చేయాలి

**సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన**




చిత్తూరు జిల్లా, రొంపిచర్ల మండలం, గాజులపల్లి దళిత గుండ్లూరి శ్రీనివాసులకు భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది

ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండలం గాజులపల్లె గ్రామం దళిత ఎర్రయ్యకు 1929 సంవత్సరంలో సర్వే నెంబర్ 1146 /2 లో 2.ఎకరాల 35 సెంట్లు భూమికి పట్టా మంజూరు చేశారు గుండ్లూరి ఎర్రయ్య మరణాంతరం ఎర్రయ్య మనవడైన గుండ్లూరి శ్రీనివాసులు కు అప్పటి రెవెన్యూ అధికారులు పట్టా మంజూరు చేశారు .భూమికి సంబంధించి 1బి అడంగల్ ,పట్టాదారు పాస్ పుస్తకం ,టైటిల్ డీడీ ,ఆన్లైన్లో అన్ని రికార్డులు పక్కా ఉన్నప్పటికీ అతని పొలంలో వ్యవసాయం చేసుకోవడానికి గాజులపల్లి గ్రామంలోని కొంతమంది అగ్రవర్ణాల వారు అడ్డు తగులుతూ దళితులు వ్యవసాయం చేసుకోకుండా దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మండల తహసిల్దారు భూ సమస్య పరిష్కారంలో జాప్యం జరగడం వలన లా అండ్ ఆర్డర్ సమస్యలు తల ఎత్తుతుందని వాపోయారు. దళిత శ్రీనివాసులు కు హక్కు ఉన్న భూమిలో వ్యవసాయం చేసుకోవడానికి హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకొని శ్రీనివాసులు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ గారు దళిత గుండ్లూరి శ్రీనివాసులు భూ సమస్యపై వెంటనే స్పందిస్తూ రొంపిచర్ల మండల తహసిల్దార్ గారితో ఫోన్లో చర్చించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు

ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మణి ,గోపీనాథ్, దాసరి చంద్ర , విజయ్ కుమార్ , సత్యమూర్తి ,విజయ గౌరీ, రమాదేవి , జమీలాబి, కుమారి , పెద్దిరెడ్డి కవిత తో పాటు భూ బాధితులు గుండ్లూరి శ్రీనివాసులు దంపతులు నిరసనలో పాల్గొన్నారు

# గాజాలో దాడులు ఆపాలి.. ఇజ్రాయిల్ యున్మాదాన్ని వ్యతిరేకించండి

**సిపిఎం -సిపిఐ నిరసన**




గాజాపై ఇజ్రాయెల్ ఆటవిక దాడులు మొదలు పెట్టి ఏడాది అవుతున్న సందర్భంగా తక్షణమే ఈ యుద్ధాన్ని ఆపాలని సోమవారం కలెక్టరేట్ వద్ద సిపిఐ -సిపిఎ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, వాడ గంగరాజు లు మాట్లాడుతూ కాల్పుల విరమణ జరిపి ఘర్షణలకు స్వస్తిపలకాలని డిమాండ్ చేశారు గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్ హమాస్ దాడికి ప్రతీకార దాడి పేరుతోఇజ్రాయెల్ పాలస్తీనాపై విచక్షణారహితంగా క్రూరమైన దాడులకు దిగింది. ఫలితంగా42 వేల మందికి పైగా పాలస్తీనీయులు మరణించారు. వీరిలో మహిళలు, చిన్నారులుఎక్కువగా ఉన్నారు. తల్లిదండ్రులు కోల్పోయి చిన్నారులు వేలాదిమంది అనాధలుగా మారారు.వాస్తవానికి ఈ సంఖ్య ఆగష్టు 6 నాటికి 85 వేలకు పైగాఉండవచ్చని ప్రముఖ మెడికల్ జర్నల్ లాన్సింగ్ అంచనా వేసింది. ఇందులోప్రత్యక్ష, పరోక్ష మరణాలు రెండూ ఉన్నాయి. ఇజ్రాయెల్ ఈ యుద్ధోన్మాద చర్యలుజాతి నిర్మూలనకు దారితీస్తుందని ఏడాది జనవరిలో అంతర్జాతీయ న్యాయస్థానంవ్యాఖ్యానించిందన్నారు. కాల్పుల విరమణకోసం జరుగుతున్న అర్థవంతమైన అన్ని చర్చలను ఇజ్రాయెల్తొక్కేస్తూ మరోవైపు ఏడాది పొడగునా దాడి కొనసాగిస్తున్నది. గాజాలోఇజ్రాయెల్ సాగిస్తున్న ఈ ఊచకోత, రాక్షసత్వాన్ని నిరసిస్తూ తక్షణమేయుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈరోజు జరుగుతున్న సంఘీభావ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో కూడా చేస్తున్నామని ప్రజలందరూ యుద్ధాన్ని వ్యతిరేకించి ప్రజల ప్రాణాలను కాపాడే పద్ధతిలో ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం కూడా గాజా ప్రజలకు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు నాయకులు ఎల్లప్ప రమణ సిపిఐ నాయకులు మణి , గోపీనాథ్ ,దాసరి చంద్ర , సత్యమూర్తి,విజయ గౌరీ , రమాదేవి,కుమరి , జమీలాభి ,పెద్ద రెడ్డి కవిత, తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి ఆశ్వియ అంజూమ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

**వారి కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఎంపీ**

**శ్రీ వైఎస్ జగన్ పర్యటన అనగానే కేసులో పురోగతి... సకాలంలో స్పందించి ఉంటే పాప ప్రాణాలు కాపడేవారని అన్నా ఎంపీ**

**ఎంపీ శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి**





ప్రశాంతమైన పుంగనూరు లో ఇలాంటి ఘటన చాల బాధాకరంశ్రీ వైఎస్ జగన్ పుంగనూరు కు వచ్చి న్యాయం కోరుతామని ప్రకటించాక మంత్రులు వచ్చారుప్రభుత్వం స్పందించి తక్షణం చర్యలు చేపట్టిందిసకాలంలో స్పందించి అంటే పాప ప్రాణాలు కాపాడేవారుకేసు పురోగతి ఉండటం వలన శ్రీ వైఎస్ జగన్ పర్యటన రద్దు చేసుకున్నారుప్రజల సమస్యలు, శాంతిభద్రతలు పై ప్రభుత్వం దృష్టి పెట్టాలిఅనవసర విషయాలు పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి శాంతిభద్రతల పై, ప్రజా సమస్యల పై లేదుశ్రీ వైఎస్ జగన్ ఆశ్వియ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారుస్థానికంగా ఎమ్మెల్యే శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు, నేను ఈ కుటుంబానికి అండగా ఉంటాంఇప్పటికే కర్నూలు లో ఒక అమ్మాయి మిస్సింగ్ కేసు ప్రభుత్వం చేదించలేదువైసీపీ కార్యకర్తలు పై దాడులు కొనసాగుతున్నాయిఇకనైనా ప్రభుత్వం రాజకీయాలు మాని ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి

**శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కామెంట్స్.....**

ఆశ్వియ అంజూం మృతి అందరినీ కలచి వేసింది కర్నూలు లో లాగా మళ్ళీ ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుంది అని శ్రీ వైఎస్ జగన్ పుంగనూరు పర్యటన ఖరారు చేశారుశ్రీ వైఎస్ జగన్ పర్యటన అనగానే హడావిడిగా ముగ్గురు మంత్రులు పుంగనూరు లో పర్యటించారుపోలీసులు కూడా ముగ్గురు దోషులను అరెస్టు చూపించారువారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాంఈ నేపధ్యంలో శ్రీ వైఎస్ జగన్ పుంగనూరు పర్యటన రద్దు చేసుకోవడం జరిగిందిఇదే శ్రద్ధ కర్నూలు ఘటన జరిగినప్పుడు చూపించి ఉంటే ఆ అమ్మాయి ఆచూకీ లభించేదిశ్రీ వైఎస్ జగన్ పర్యటిస్తే ఇక రాష్ట్రం లో చర్చ మొదలవుతుందని పుంగనూరు ఘటన పై ప్రభుత్వం వేగంగా స్పందించిందిరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయిరెడ్ బుక్ రాజ్యంగా అంటూ ప్రభుత్వమే దాడులకు ప్రేరేపిస్తుంది ఇవన్నీ పక్కన పెట్టి ప్రజలు సంక్షేమం అందిస్తే బాగుంటుంది



## ఎమ్మెల్యే ని కలిసిన ఆర్ డి ఓ

నెల్లూరు, మనం న్యూస్: రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగ సంతోష్ అనూష సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



## మత్స్య ఉత్పత్తులను సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహించండి

### మేయర్ స్రవంతి జయవర్ధన్

నెల్లూరు మనం న్యూస్,(కార్పోరేషన్): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెల 5,6,7 తేదీలలో నెల్లూరు నగరంలోని స్థానిక వి.ఆర్.కళాశాల మైదానంలో నిర్వహించిన 3వ రాష్ట్ర ఆర్గానిక్ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో ముఖ్య అతిధిగా నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ “మత్స్యకార సంక్షేమ సమితి జలనిధి ఫిషర్ మెన్ స్టేట్ ఫెడరేషన్” ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సముద్ర ఆహార ఉత్పత్తులకు జిల్లా వ్యాప్తంగా మంచి ప్రచారం లభించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మన రాష్ట్రంలో సముద్రము ద్వారా దొరుకుతున్న ఆరోగ్యకరమైన ఆర్గానిక్ ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నామని, మన ప్రాంతము వారే తినే విధంగా ప్రచారం చేయడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు. మన శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఈ సముద్రపు ఆర్గానిక్ మత్స్య ఉత్పత్తులు ఎంతగానో సహాయపడుతున్నాయని, మన ఆరోగ్యం కోసం అందరికి తెలిసే విధంగా ప్రచారం చేయడం కోసం ఈ ఫెస్టివల్స్ నిర్వహించడం ఆదర్శనీయమని మేయర్ తెలిపారు

# ప్రజా ప్రతినిధులు నుండి వచ్చిన వినతులపై చర్యలు తీసుకోండి

### కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన వినతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్ లో ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన వినతులపై తీసుకున్న చర్యలు గురించి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అర్జీలను మూడు నెలలలోగా పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అర్జీలు అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చేయ దగ్గ పనులను వెంటనే చేపట్టాలన్నారు. చేయలేని పనులపై స్పష్టమైన వివరాలతో తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి [illegible], జిల్లాఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి , మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తా

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గా పట్టాభి



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్)

నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాలు,ఆహారం, వినియోగదారుల శాఖ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.

విజయవాడలోని సివిల్ సప్లై కార్యాలయంలో జరిగిన పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు చైర్మన్ తోట సుధీర్ బాబు, నారాయణ విద్యాసంస్థలు జనరల్ మేనేజర్ సోదరుడు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు విచ్చేసి వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డికి పుష్పగుచాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గా అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తన పరిధిలోని శాఖకు సంబంధించిన వ్యవహారాలను అనుక్షణం పర్యవేక్షించడమే కాకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తానని పట్టాభి పేర్కొన్నారు.

జిల్లాలో పార్టీని పటిష్ట పరచడంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పట్టాభి తనదైన శైలిలో మంత్రి నారాయణ కు విధేయుడుగా ఉంటూ అహర్నిశలు టిడిపి గెలుపు కోసం కష్టపడి పని చేశారని హర్షం వ్యక్తం చేశారు.

# పునరావృతం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించండి

### అదనపు కమిషనర్ శర్మద



నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.

విభాగాల వారీగా రెవెన్యూ - 2, ఇంజనీరింగ్ - 10, టౌన్ ప్లానింగ్ - 6, పబ్లిక్ హెల్త్ - 2, హౌసింగ్ - 4, మొత్తం 24 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో సమృద్ధిగా ఇసుక నిల్వలు: కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్ : జిల్లాలో ఇసుక నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, జిల్లాలోని మూడు ఇసుక యార్డులలో 70వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. జిల్లాలో ఇసుక నిల్వలు, సరఫరాపై సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్, ఎస్పీ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత లేదని, ప్రజల అవసరాల కంటే రెట్టింపు ఇసుక అందుబాటులో వుందని చెప్పారు. జిల్లాలోని మూడు ఇసుక యార్డులలో 70వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. మన జిల్లాలో గత ఏడాది కంటే 50శాతం తక్కువ ధరకు ఒక టన్ను ఇసుకను రూ.350కే అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ప్రతిరోజూ సుమారు 3500 టన్నుల ఇసుక అవసరమవుతుందని, మన దగ్గర సుమారు 4500 టన్నుల వరకు ఇసుక అందుబాటులో వుందని, దీనిని 7000 మెట్రిక్ టన్నుల వరకు పెంచనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మన జిల్లాతో పాటు ప్రకాశం, బాపట్ల జిల్లాలకు ఇసుకను అందించనున్నట్లు చెప్పారు. కందుకూరులో మరో యార్డును ప్రారంభిస్తున్నామని, ఈనెల 15వ తేదీ తరువాత మరో నాలుగు ఓపెన్ రీచ్లను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మినగల్లు, పడమటి కంభంపాడు, పల్లిపాడు, విరువూరులో ఈ ఓపెన్ రీచ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో డీ సిల్టేషన్ పాయింట్ల ద్వారా 2,26,198 టన్నులు, సెమి మెకన్నెజ్డ్ రీచ్ల ద్వారా 13,03,500 టన్నులు, ఓపెన్ రీచ్ల ద్వారా 2,86,500 టన్నులు మొత్తం 18,16,198 టన్నుల ఇసుకను జిల్లాలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ వివరించారు. ప్రజలు ఎవరూ కూడా ఇసుక కోసం దళారులను ఆశ్రయించవద్దని, ప్రజలందరూ ఏపి శాండ్ పోర్టల్ ద్వారా మాత్రమే ఇసుకను బుక్ చేసుకోవాలని సూచించారు. ఏపి శాండ్ పోర్టల్లో ఇసుక బుక్ చేసుకున్న వారు సొంత వాహనం ద్వారా ఇసుక తీసుకెళ్లవచ్చని లేదంటే పోర్టల్లోనే ట్రాన్స్పోర్టు సౌకర్యం కూడా ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్పోర్టు చార్జీలను సిస్టం ద్వారా నిర్ణయిస్తామని, ఆ మేరకు పోర్టల్తో అనుసంధానమైన 300పైగా ట్రాన్స్పోర్టర్లలో ఎవరైనా ముందుకొచ్చి ఇసుకను సిస్టం నిర్ణయించిన ధరకే రవాణా చేస్తారని చెప్పారు. ట్రాన్స్పోర్టు ధరల విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రజల అవసరాలకు పోను ప్రైవేటు, ప్రభుత్వ భవన నిర్మాణాలకు బల్క్గా ఇసుక సరఫరాకు పోర్టల్లో 25శాతం కేటాయించామని, బల్క్ బుకింగ్స్ను జేసీ పరిశీలించి ఆమోదించనున్నట్లు చెప్పారు. ఇసుక పక్కదారి పట్టకుండా జిల్లా టాస్క్ఫోర్సు కమిటీని నియమించినట్లు కలెక్టర్ చెప్పారు. ఇసుక దుర్వినియోగం కాకుండా బుక్ చేసుకున్న ఇసుకను సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో సచివాలయ వ్యవస్థ, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు చెప్పారు.

**ఇసుక ఫిర్యాదులు, సమాచారం కోసం టోల్ఫ్రీ నెంబరు 0861 2943569 ఏర్పాటు**

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఫెసిలిటేషన్ సెంటర్, హెల్ప్ డెస్క్, కోఆర్డినేషన్ టీంను 8మంది సచివాలయ ఉద్యోగులతో ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ టీం వినియోగదారులు, ట్రాన్స్పోర్టర్లతో సమన్వయం చేసుకుంటూ ఇసుక సకాలంలో సరఫరా అయ్యేందుకు పనిచేస్తుందని చెప్పారు. ఇసుక ఫిర్యాదులు, సమాచారం, సందేహాల కోసం టోల్ఫ్రీ నెంబరు 0861-2943569ను ప్రజలు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్బ్యాక్ కూడా తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇసుకను పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని, ఎవరైనా సరే ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

ఇసుక అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచాం : ఎస్పీ కృష్ణకాంత్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన ఇసుక విధానంలో అక్రమాలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఎస్పీ కృష్ణకాంత్ చెప్పారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులతో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని మూడు ఇసుక యార్డుల వద్ద సీసీ కెమెరాలతో నిఘా వుంచామని, గుర్తింపు పొందిన వాహనాలను మాత్రమే యార్డులలోనికి అనుమతిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఇప్పటివరకు 350మందిపై కేసులు నమోదు చేశామని, 290కి పైగా వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు. మీడియా వారు కూడా ఇసుక అక్రమాలపై సమాచారాన్ని తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ కూడా ఇసుక కోసం దళారుల మాటలు నమ్మకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని సూచించారు.

## మా ఉనికిని కాపాడండి

### ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం




దేశవ్యాప్తంగా బంజారా జాతులు ఉనికిని కోల్పోతున్నారని... ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం... తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ నాయక్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో సోమవారం మీడియా ముందు ఆ సంఘం నాయకులు.. కిషోర్ , హరిబాబు , నందకిషోర్ , అంజి , హరిచౌహన్ , శివ , శంకర్ , బాలాజీ నాయక్ లతో కలిసి శివ మాట్లాడుతూ.. మహారాష్ట్ర లోని పౌరదేవి ప్రాంతంలో ప్రధాని మోడీ చేతుల మీదుగా బంజారాల చారిత్రాత్మిక మ్యూజియం ప్రారంభోత్సవం ను విజయవంతం చేసిన బంజారాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ , తెలంగాణ , మహారాష్ట్ర రాజస్థాన్ , కర్ణాటక , హర్యానా , నిర్మల్ తదితర రాష్ట్రాల నుండి బంజారాలు హాజరయ్యారని తెలిపారు. తిరుపతిలో హతిరాంజీ భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ భూములను కాపాడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యన్ఎం ఎం ఎస్ పరీక్షకు దరఖాస్తు గడువు పెంపు

తిరుపతి,అక్టోబర్ 7 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అక్టోబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తిరుపతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ గురుస్వామి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవటానికి ఆన్లైన్ అప్లికేషన్ ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ %ఖఖఖ.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% నందు అందుబాటులో ఉన్నట్టు చెప్పారు. ప్రింటెడ్ నామినేల్ రోల్ మరియు ఎస్బిఐ ఫీజు చెల్లింపు రసీదులను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అక్టోబర్ 17వ తేదీ లోపుగా సమర్పించాలన్నారు.ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, ఉన్నత మరియు, ప్రాథమికోన్నత, వసతి సౌకర్యము లేని ఆదర్శ పాఠశాలలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు అన్నారు.తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి 3,50,000 రూపాయల లోపు ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఓసి ,బిసి విద్యార్థులు 100 రూపాయలు,ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులు 50 రూపాయలు పరీక్ష ఫీజుగా చెల్లించాలన్నారు.ఇతర వివరాల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## అవినేని కిషోర్ కు నేషనల్ డైనమిక్ లైబ్రేరియన్ అవార్డు



కుప్పం అక్టోబర్ 7 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయ%శీ% లైబ్రరీ నందు పనిచేస్తున్న డాక్టర్ అవినేని కిషోర్ శాలిస్, చెన్నై వారు గ్రంధాలయములలో ఉత్తమ సేవలను పరిగణలోకి తీసుకొని శాలిస్-ఎడుసిస్ నేషనల్ డైనమిక్ లైబ్రేరియన్ అవార్డును ప్రధానం చేసారు.అవార్డు గ్రహీత డాక్టర్ కిషోర్ ను ఉపకులపతి ఆచార్య దొరస్వామి,కులసచివులు ఆచార్య కిరణ్ కుమార్ లు అభినందనలు తెలియచేసారు.. గ్రంధాలయ, భోధన, భోదనేతర సిబ్బంది అభినందించారు.

## సారాయి స్థావరం పై మెరుపు దాడి

### ఒకరిపై కేసు నమోదు

రామసముద్రం, అక్టోబర్ 7మనం న్యూస్ : సారాయి స్థావరంపై మెరుపు దాడి చేసిన




పోలీసులు ఒకరి పై కేసు నమోదు. రామసముద్రం మండలం అరికల పంచాయతీ దాసిరెడ్డి పల్లి గ్రామ సమీపంలో సారాయిస్తావరంపై రామసముద్రం ఎస్సై వెంకటసుబ్బయ్య, మరియు పోలీసు బృందం దాడి చేసి, సుమారు 50 లీటర్ల సారాయి డంపును ధ్వంసం చేసి సారాయి కాస్తున్న హరీష్ నాయక్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రామసముద్రం ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్ లోకేష్ కానిస్టేబుల్ హరిశంకర్ కిరణ్ పాల్గొన్నారు.

## పాత తగాదాల్లో తుంబకుప్పం గ్రామానికి చెందిన ఇద్దరికీ ఆరు నెలలు జైలు శిక్ష.



బంగారుపాలెం అక్టోబర్ 7. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తుంబ కుప్పం గ్రామంలో 2019 వ సంవత్సరం జూలై నెల 12వ తేదీ ఎం మురుగేష్ తండ్రి నాగరాజు, టి శరన్ కుమార్ తండ్రి వీరాస్వామి, వీరి రెండు కుటుంబాలకు ఆస్తి తగాదాలు ఉన్న కారణంగా, చరణ్ కుమార్ వీరాస్వామి ప్రత్యర్థులైన మురుగేష్ ను నాగరాజును కొట్టడం జరిగింది. ఈ కేసు విషయమై అప్పట్లో బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఈ కేసు విషయమై సోమవారం చిత్తూరు కోర్టు నందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కం జే ఎఫ్ సి ఎంజడ్జి ఉమాదేవి, చరణ్ కుమార్ వారి నాన్న వీరాస్వామికి ఆరు నెలల జైలు శిక్ష విధించారు. ఈ కేసును ఏపీపీ కృష్ణారెడ్డి వాదించారు. ఈ కేసును బంగారు పాల్యం హెడ్ కానిస్టేబుల్ సామ్రాజ్ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి సాక్షులను మంచిగా చెప్పించినందుకు, ఈ విషయంలో బంగారుపాళ్యం హెడ్ కానిస్టేబుల్ సామ్రాజ్ ను సీఐ కే. శ్రీనివాసులు అభినందించారు

## ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి: గువ్వల రమేష్ రెడ్డి



ప్రజా సమస్యలపై వెంటనే అధికారులు స్పందించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు సోమవారం స్థానిక పరిపాలనా భవనంలో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు జ్వరాలు విజృంభిస్తున్నందున పారిశుద్ధ్య చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అందుబాటులో ఉండి సమస్యాత్మక గ్రామాలను గుర్తించి శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు రెవెన్యూపరమైన సమస్యలతో వచ్చిన ప్రజలకు ఆయన దగ్గరుండి తహసిల్దార్ హనుమంతు నాయక్ తో సమస్యలు పరిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి కొండూరు శ్రీధర్ రాజు (గిరి ) వెంకటరమణ పంజాని పల్లి బాబు నాయుడు విజయభాస్కర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె నియోజకవర్గం. రామసముద్రం ఆర్ ఐ గా వసీం అహ్మద్ బాధ్యతల



రామసముద్రం అక్టోబర్ 7 మనం న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నూతన రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా వసీం అహ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఆర్ ఐ నాగరాజ బదిలీపై చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం కు బదిలీ కాగా,వసీం అహ్మద్ పుంగనూరు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ, రామసముద్రం మండల రెవిన్యు ఇన్స్పెక్టర్ గా బదిలీ పై విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తమవద్దకు వచ్చిన అన్ని రెవిన్యూ సమస్యలను తీర్చే దిశగా ప్రయత్నం చేస్తానన్నారు.